సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
బుధవారం | 17 జనవరి 2024 | పేజీలు 10

### ఆప్యాయ పలకరింపు ..

## సీఎం జగన్‌ను కలిసిన జడ్పీ చైర్మన్..



**అనంతపురం మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకం గా కలిశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ శ్రీ సత్యసాయి జిల్లా పర్యటన నేపథ్యంలో జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డిని గోరంట్ల మండలం, పాలసముద్రం లోని జాతీయ కస్టమ్స్, పరోక్ష పన్నులు, మాదక ద్రవ్యాల అకాడమీలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద మర్యాదపూ ర్వకంగా గిరిజమ్మ కలిసి పుష్పగుచ్ఛంతో జిల్లాకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంతే స్థాయిలో సీఎం జగన్మోహన్ రెడ్డి కూడా ఆమెను ఓ ఆడపడుచు లాగా ఎంతో గౌరవంగా మాట్లాడుతూ ఏమమ్మా బాగున్నావా ఎలా ఉంది జిల్లా పరిషత్ అంటూ పలకరించిన తీరు చూపరులను ఆకట్టుకుంది.

# సుపరిపాలనకు కేంద్రంగా మారనున్న నాసిన్..

**–"దేశానికి ఆధునిక పర్యావరణ వ్యవస్థను అందించడంలో నాసిన్ పాత్ర" – అకాడమీని ప్రారంభించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**






**అనంతపురం క్రైం/ గోరంట్ల మేజర్ న్యూస్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా, పాలసముద్రంలో కస్టమ్స్, పరోక్ష పన్నులు , నార్కోటిక్స్ జాతీయ అకాడమీ కొత్త క్యాంపస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన ఎగ్జిబిషన్‌ను ప్రధాని తిలకించారు. ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (కస్టమ్, పరోక్ష పన్నులు)లోని 74వ, 75వ బ్యాచ్‌లకు చెందిన ఆఫీసర్ ట్రైనీలతో పాటు భూటాన్ రాయల్ సివిల్ సర్వీస్ ఆఫీసర్ ట్రైనీలతో కూడా ప్రధాన మంత్రి ఇంటరాక్ట్ అయ్యారు.

సభను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, పాలసముద్రంలో కస్టమ్స్, పరోక్ష పన్నులు , నార్కోటిక్స్ జాతీయ అకాడమీని ప్రారంభించినందుకు ప్రతి ఒక్కరిని అభినందించారు. పాలసముద్రం ప్రాంతం యొక్క ప్రత్యేకతను హైలైట్ చేస్తూ, ఇది ఆధ్యాత్మికత, దేశ నిర్మాణం , సుపరిపాలనతో ముడిపడి ఉందని , భారతదేశ వారసత్వానికి ప్రాతినిధ్యం వహిస్తుందని ప్రధాన మంత్రి అన్నారు. పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి బాబా జన్మస్థలం, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు, ప్రఖ్యాత తోలుబొమ్మలాట కళాకారుడు దళవాయి చలపతిరావు , అద్భుతమైన విజయనగర సామ్రాజ్యం సుపరిపాలన ఈ ప్రాంతం నుండి స్ఫూర్తిదాయకమైన మూలాలుగా ఆయన పేర్కొన్నారు. నాసిన్ యొక్క కొత్త క్యాంపస్ సుపరిపాలన యొక్క కొత్త కోణాలను సృష్టిస్తుందని , దేశంలో వాణిజ్యం , పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈరోజు తిరువల్లువర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రధానమంత్రి గొప్ప తమిళ ఋషిని ఉటంకిస్తూ, ప్రజాస్వామ్యంలో ప్రజల సంక్షేమానికి దారితీసే పన్నులను వసూలు చేయడంలో రెవెన్యూ అధికారుల పాత్రను నొక్కిచెప్పారు.

ప్రధాని మోదీ అంతకుముందు లేపాక్షిలోని వీరభద్ర ఆలయాన్ని సందర్శించి రంగనాథ రామాయణంలోని శ్లోకాలు వినిపించారు. భక్తులతో కలిసి భజన కీర్తనలో ప్రధాని పాల్గొన్నారు. రామ జటాయు సంవద్ సమీపంలోనే జరిగిందని నమ్ముతున్న ప్రధాని, అయోధ్య ధామ్‌లోని ఆలయంలో ప్రాణ ప్రతిష్ఠకు ముందు తాను 11 రోజుల ప్రత్యేక అనుష్ఠానాన్ని పొందుతున్నానని చెప్పారు. ఈ పుణ్య కాలంలో

వివరాలు 5లో




## నగరంలో యథేచ్ఛగా జిలెటిన్ స్టిక్స్ వ్యాపారం!

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కేంద్రంలోని కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులో ఉన్న ప్రాంతంలో యదేచ్ఛగా జిలెటిన్ స్టిక్స్ వ్యాపారం కొనసాగుతోంది. ఏళ్ల తరబడి నుంచి ఈ వ్యవహారం కొనసాగుతున్న ఎవరికి అందించాల్సిన మామూలు



వారికి వెళుతున్న నేపథ్యంలో వారి కనుసన్నలలోనే ఈ వ్యవహారం మొత్తం కొనసాగుతోందని కుప్పలు తెప్పలు గా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజకీయ నాయకుల అండదండలు ప్రధాన శాఖ వెనుక ఉండి నడిపిస్తున్న నేపథ్యంలో ఈ వ్యాపారం మొత్తం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతోంది. నెలవారి మామూళ్లతో అధికార యంత్రాంగం కళ్ళు మూసుకొని వ్యవహారాన్ని తీర్చిదిద్దుతోందని ఆరోపణలు ఉన్నాయి. శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లాకు చెందిన వ్యక్తి అనంతలో పాగా వేసి ఈ వ్యవహారాన్ని మొత్తం నడిపిస్తున్నాడని ఆరోపణల నేపథ్యంలో రాజకీయ నాయకుల అండదండల లేక అధికార యంత్రాంగం లెక్కలేని తనంతోనే ఈ వ్యవహారం సాగుతోందని తెలుస్తోంది. అత్యంత పకడ్బందీగా ప్రణాళికా బద్ధంగా దీనిని ప్రత్యేక నిఘా నేత్రంతో యదేచ్ఛగా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. గత కొద్ది కాలంగా అనంతలో నివసిస్తున్న ఆ నాయకుడి కనుసన్నలలోనే ఈ వ్యవహారం మొత్తం కొనసాగు తోందని తెలుస్తోంది. ఈయనకి అన్ని శాఖల అధికారు లు వర్గం వారు కూడా పూర్తి సహాయ

వివరాలు 2లో

## వైభవంగా ఖాద్రీశుడి పార్వేట ఉత్సవం

**– తరలివచ్చిన భక్తాదులు – పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి**

**కదిరి, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పర్వదిన మరుసటి రోజున శ్రీమతి ఖాద్రి లక్ష్మీనర సింహస్వామి పులి పార్వేట ఉత్సవం ప్రతి సంవత్సరం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. సోమవారం స్వామివారి ఉత్సవ మూర్తిని ఆలయం నుండి కుమ్మరవాండ్లపల్లి సమీపాన ఉన్న కదిరి కొండ వద్దకు ఆలయ అర్చకులు చేర్చి స్వామివారికి పూజలు నిర్వహిం చారు. ఈ పూజా కార్య క్రమాలలో ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పాల్గొన్నారు. అనం తరం స్వామి వారిని పల్లకి ద్వారా రైల్వే స్టేషన్ సమీపాన ఉన్న పాల పొంగుల మండపానికి తీసు కొచ్చారు. స్వామివారి ఇల వేల్పులు పాల పొంగులు నిర్వహించారు. పాల పొం గులు ఎటువైపు పొంగితే దిశా కాలం బాగుంటుం దని భక్తుల విశ్వాసం. పూజా ఈ కార్యక్రమాల అనంతరం స్వామి వారిని ఉట్టీ వద్దకు తీసుకువచ్చారు. సందర్భం గా నే రైల్వే స్టేషన్ వద్ద కుందేలు విడిచే కార్యక్రమం చేపట్టగా వీటిని తిలకించడానికి భక్తాదులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కుందేలును పట్టుకుంటే శుభం జరుగుతుందని భక్తుల విశ్వాసం. ఉట్టి వద్ద స్వామి వారికి పూజలు నిర్వహించి, ఆపై స్వామివారిని అశ్వ వాహనం ద్వారా స్వామివారిని

వివరాలు 2లో



# గుంతకల్లు రైల్వే, ధర్మవరం గేట్ బ్రిడ్జి సాధించిన ఘనత ఎమ్మెల్యేదే..



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు చరిత్రలో ఎవరు చెయ్యని విధంగా గుంతకల్లు రైల్వే ధర్మవరం గేట్ బ్రిడ్జి సాధించిన ఘనత గుంతకల్ ఎమ్మెల్యే వైవిఆర్‌కే దక్కుతుంది. గతంలో ఏ ఎమ్మెల్యే కూడా చేయని విధంగా గుంతకల్లు పట్టణం అభివృద్ధి చెందిందంటే మన శాసనసభ్యులు వెంకటరామ రెడ్డి అనే చెప్పుకోవచ్చు. గతంలో ఎలక్షన్లో హామీ ఇచ్చిన హామీలో భాగంగా గుంతకల్లు ప్రజలు ఎంత ఇబ్బంది పడేవారు ప్రతి ఒక్కరికి తెలుసు. వ్యాపారస్తులకు గాను అక్కడ నివసిస్తున్న వారికి ఎలాంటి ఇబ్బంది కలగకూడదని ఎమ్మెల్యే నిర్ణయం తీసుకొని రైల్వే జీఎంతో మాట్లాడి మున్సిపల్ అధికారులతో మాట్లాడి రైల్వే అండర్ బ్రిడ్జి శాంక్షన్ చేసి 9వ తేదీ లోపల టెండర్ వేసుకోవాలని జీవో కాపీని కూడా తీసుకురావడం జరిగింది. చరిత్రలో ఎవరూ చేయని విధంగా గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి నందు బ్లడ్ బ్యాంకు గాని పాలిటెక్నిక్ కాలేజీ గాని ఇలాంటివి చాలా చరిత్రలో నిలిచిపోయే విధంగా మన గుంతకలుప్తు నియోజకవర్గ ఎమ్మెల్యే వైవిఆర్ ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేయడం గుంతకల్లు ప్రజలు ఆయనకి చరిత్రలో మరిచిపోలేరని ఇలాంటి వ్యక్తిని ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేస్తున్నారు.

## వివాహానికి హాజరైన జనసేన అధ్యక్షులు టిసి వరుణ్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటున్న జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురము అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి.సి.వరుణ్ మంగళవారం జనసైనికుడు నౌషాద్ సోదరి వివాహ మహోత్సవానికి హాజరయ్యారు. మంగళవారం స్థానిక డ్రైవర్స్ కాలనీ ఆజాద్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రిసెప్షన్ వేడుకల్లో ఆయన పాల్గొని నూతన వధూవరులకు పుష్పగుచ్చం అందజేసి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి, ముస్లిం మహిళల సంక్షేమం పట్ల జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చిత్తశుద్ధి కలిగి ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా కార్యదర్శి కిరణ్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, నగర కార్యదర్శులు లాల్ స్వామి, రాజేష్ ఖన్నా, అంజి, సంపత్, వల్లంశెట్టి వెంకటరమణ, ఆకుల అశోక్ నాయకులు చైతన్య, హరి, షేక్షావలి, విజయ్ దేవరయల్, సాదిక్, బి.సాదిక్, ఖలీల్, మహారాజ్, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరం శివారులోని బిజెపి కొట్టాల కు చెందిన సాయి (19) అనే వ్యక్తి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఐచర్ డ్రైవర్ గా వ్యవహరిస్తున్న అతను కుటుంబ సమస్యల తో సతమత మవుతూ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొన ఆత్మహత్య చేసుకున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరివేసుకొని యువతి ఆత్మహత్య..



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని నందమూరి నగర్ కు చెందిన స్నేహ (17) అని యువతి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యుల హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా పట్టు రైతుల నిరవధిక సమ్మె

### – పట్టు రైతు సంఘం తాలుకా అధ్యక్షులు సోమకుమార్

మడకశిర మేజర్ న్యూస్ : పట్టు రైతులు , రీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును నిరశిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పట్టుగూళ్ళ మార్కెట్ కేంద్రాల వద్ద బుధవారం నుండి నిరవదిక సమ్మె చేపట్ట నున్నట్టు పట్టురైతు సంఘం తాలూకా అధ్యక్షులు సోమ కుమార్ తెలిపారు. ఆరుగాలం శ్రమటోడ్చి పట్టును సాగు చేస్తుంటే రైతుల బాగోగులను చూడాల్సిన ప్రభుత్వంఆ ఆ దిశగా అడుగులు వేయలేకపోతుందని విమర్శలు గుప్పించారు .రైతులకు అందించాల్సిన సబ్సిడీ ప్రభుత్వ వాటాను చెల్లించక పోవడం , అదే విధంగా ఇన్ సెంటీవ్వు బకాయిలను విడుదల చేయడంలో ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను వలకబోస్తోందని పేర్కొన్నారు .దీంతో రైతుల పట్టు రైతులు , పట్టు రీలర్లుతీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడాల్సిన దుస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు .తమ సమస్యలు పరిష్కరించండి అంటూ పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన చేత అనుభవం ఎదురు కావడంతో నిర్వాహక సమ్మెకు వెళు తున్నట్లు అని తెలిపారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం హిందూపురం పట్టుగూళ్ల విక్రయ కేంద్రం వద్ద రైతులు , రీలర్లు సంయుక్తంగా సమావేశమై నిరవధిక తీర్మానాన్ని చేసుకున్నామని చెప్పారు. పట్టు రైతుల రీలర్ల సమస్య పరిష్కారం కోసం చేపడుతున్న నిరవధిక సమ్మెకు ప్రతి పట్టు రైతుసంఘీభావం తెలుపుతూ సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

# నగరంలో యథేచ్ఛగా జిలెటిన్ స్టిక్స్ వ్యాపారం!

మొదటి పేజీ తరువాయి

సహకారాలు అందిస్తుండడంతో ఈ వ్యవహారం ఏళ్ల తరబడిగా యథేచ్ఛగా సాగిపోతుందని అంటున్నారు. ఆయా శాఖలకు సంబంధించి ప్రతినెల మామూలు ముట్ట చెప్పడంతో ఎవరికి వారు కళ్ళు మూసుకొని అందిన కాడికి దోచుకుని చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నా రని బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటికి సంబంధించి ఎలాంటి దాడులు ఎలాంటి వ్యవహారాలు కొనసాగించకపోవడంతో ఈ వ్యవహారాన్ని అత్యంత చాకచక్యంగా జిల్లా కేంద్రంలోని యదేచ్ఛగా కొనసాగిస్తు న్నారు. ఎవరికి వారికి వారి వాటా అందిస్తున్న నేపథ్యంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా పూర్తి సన్నద్ధతతో జిల్లా కేంద్రంలో ఈ వ్యవహారాన్ని చక్కబెడుతున్నారు. ఓ పార్టీ నాయకుడు కీలకంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో అతనిపై



ఎలాంటి చర్యలకు కూడా దిగకపోవడం గమనారంగా మారింది. ఈ అంశానికి సంబంధించి మరిన్ని కథనాలతో మీ ముందుకు వస్తాం.

# వైభవంగా ఖాద్రీశుడి పార్వేట ఉత్సవం..

మొదటి పేజీ తరువాయి

ఆలయానికి తీసుకొ చ్చారు. స్వామివారి పులిపారువేట ఉత్స వం తిలకించ డానికి అధిక సంఖ్యలో హాజర య్యారు. స్వామివారి ఉత్సవం సందర్భంగా కదిరి డిఎస్పీ ఆధ్వ ర్యంలో పట్టణ సీఐ నారాయణరెడ్డి, పోలీసులు బందోబస్తు బస్తు చర్యలు చేపట్టారు. కార్యక్రమం లో కమిటీ చైర్మన్ గోపాల కృష్ణ, ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో అమ్మవారి జాతరలు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గిరిజన సంస్కృతి సాంప్రదాయాలలో అత్యంత ప్రాము ఖ్యమైన పెద్దమ్మ, మారెమ్మ జాతరను మంగళవారం మండల పరిధిలోని పలు తాం డాలలో గిరిజనులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గిరిజ నులు తండా ల లో పాడిపంటలు, ఆయు రారోగ్యాలతో ప్రశాం తంగా ఉండాలన్న లక్ష్యంతో వందలాది సంవత్సరాలుగా తమ జీవన విధానంలో భాగంగా అమ్మవారి జాతరలను మూడు రోజులపాటు ప్రతి యే టా సంక్రాంతి పండుగ సమయంలో వచ్చే మంగళవారం నుండి గురువారం వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారి జాతరను నిర్వహిం చడం జరుగు తుందని గిరిజన పెద్దలు తెలిపారు. గిరిజనుల కులదేవత ఆరాధ్య దేవత అయి న తుల్జా భవాని దేవత ప్రతిరూ పాలుగా ఒక్కొ క్క తండాలో ఒక్కొక్క పేరున గ్రామదేవతను పూజించడం తమ ఆచార మని తెలిపారు . మారెమ్మగా, పెద్ద మ్మగా అమ్మవారు ఈ మూడు రోజులపాటు కొలువుతీరి భక్తుల నుండి పూజలు అందు



కోవడం జరుగు తుందన్నారు. మొదటి రోజున అమ్మవారు కొలువైన ఆలయంలో ప్రత్యేక పూజలు, గ్రామోత్సవం నిర్వ హించడం జరుగు తుందన్నారు, అమ్మవారికి మొక్కు కున్నవారు మొక్కులు తీర్చుకుంటా రన్నారు. తండాలలోని ప్రతి ఇంటి నుండి వారి స్తోమత మేరకు అమ్మ వారికి జంతువులను అర్పిస్తారన్నారు. మూడు రోజులు పాటు ప్రతి తాండాలో అన్ని కుటుంబాల వారు ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ జాతర సందర్భంగా ఘోర ప్రాంతాలకు వలస పోయినవారు, ఉద్యోగులు వారి బంధువులు స్నేహి తులు పెద్ద ఎత్తున తండాలకు తరలిరా వడంతో ప్రతి ఇంటా ఆనందం వెల్లి విరు స్తుందన్నారు. జాతర సందర్భంగా తాండా లలో ప్రత్యేక దుకా ణాలు, వివిధ విరోధ కార్యక్రమాలు నిర్వహి స్తామన్నారు, గిరిజ నులు తమ సంప్ర దాయ దుస్తులను ధరించి ప్రత్యేక నృత్యాలు నిర్వహిం చడం ప్రత్యేక ఆకర్ష ణగా నిలుస్తుంది అన్నారు. మంగళ వారం మండల పరిధి లోని పొడరాళ్లపల్లి, రామస్వామి తండా, పూజారి తాండ, అడవి బ్రాహ్మణపల్లి తండా లలో అమ్మవారి జాతరను నిర్వహిం చగా దూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున గిరిజనులు అవడంతో సందడి నెలకొంది.

# అంబేద్కర్‌ను అవమానపరిచిన వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

### – ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకాన్ని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేరు మార్చి జగనన్న విదేశీ దీవెన పథకంగా మార్చడం దళితులను అవమానపరచడమేనని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప మాదిగ ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడని, కుల వివక్ష కు వ్యతిరేకంగా పోరాడి రిజర్వేషన్లను రూపొందించారని కొనియాడారు. అలాంటి మహనీ యుని పేరు మీద విదేశాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం గత ప్రభుత్వాలు ఆర్థిక సాయం అందిస్తూ వచ్చాయన్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ లాంటి ప్రపంచ మేధావి పేరుని తొలగించడం దుర్మార్గమన్నారు. అంబేద్కర్ కంటే గొప్పవాడా సీఎం జగన్ అని ప్రశ్నించారు. అంబేద్కర్ ను అవమానించిన సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో దళితులు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.



ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో చదువుకోవడం సీఎం జగన్మోహన్ రెడ్డికి ఇష్టం లేదా అని ప్రశ్నించారు. దళిత వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైసీపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లిం చుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ఉదయ్ కుమార్, రాయలసీమ ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు మాదిగ పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన సర్పంచ్

**-రూ.1.5లక్షల ముఖ్యమంత్రి అభివృద్ధి నిధులతో ఏర్పాటు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భవిష్యత్తులో వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకొని మేజర్ పంచాయతీ పరిధిలో ప్రజలకు ఎక్కడ తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా, అవసరం ఉన్న ప్రతి కాలనీలో మినీ సిస్టం వాటర్ ట్యాంక్‌ల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు స్థానిక సర్పంచ్ మీనుగ లలిత, వైకాపా పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యం. బసవరాజు అన్నారు. పట్టణంలోని ఏడవ వార్డు సత్యనారాయణ పేట లో సర్పంచు లలిత స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి నూతనంగా నిర్మించిన మినీ సిస్టం వాటర్ ట్యాంకును ప్రారంభించారు. మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, స్థానిక నాయకుల తో కలిసి గ్రామ సర్పంచ్ ప్రత్యేక పూజలు జరిపి మినీ ట్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా బసవరాజ్ మాట్లాడుతూ కాలనీలో తాగునీటి ఎద్దడి నివారణకు కృషి చేస్తున్నామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి నిధులు రూ 1.5 లక్షలతో సిస్టం ట్యాంక్ నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కొడిక గోవిందు, టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షులు చంగల మహేష్, నిమ్మల వెంకటరమణ, పార్టీ సమన్వయకర్త మూలగిరి పల్లి పల్లి ఓబన్న, కో ఆప్షన్ సభ్యులు పామిడి సలీం, వార్డు సభ్యులు శర్మాస్, ప్రకాష్, ఆసిఫ్, పచ్చి రవి, సాదు వెంకటస్వామి, పోసా రామాంజనేయులు, ఎంపీటీసీ వన్నూర్ సాబ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## పేకాట రాయళ్ల అరెస్ట్



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని బైరవకొండ సమీపాన కొందరు పేకాట నిర్వహించినట్లు మంగళవారం సమాచారం అందుకున్న యాడికి ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి దాడి నిర్వ హించారు. అలాగే వారితో పేకా టాడుతున్న సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## దివ్యాంగుడికి వీల్‌చైర్ వితరణ



**యాడికి, మేజర్ న్యూస్ :** పరిధిలోని పిన్నెల్లి గ్రామంలో వికలాంగుడైన మహేంద్రకు వీల్ చైర్ ను మంగళవారం మండల టిడిపి నాయకుడు రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షుడు దేరంగుల నాగ శేకర్ వితరణ చేశారు. గత వారం క్రితం తాడపత్రి టిడిపి నాయకుడు అస్మిత్ రెడ్డి పర్యటనలో భాగంగా వికలాంగులకు వితరణ చేయమని చెప్పడంతో మంగళవారం వడ్డెర్ల సంఘం రాష్ట్ర నాయకుడు నాగ శేఖర్ పంపిణీ చేశారు. ఇందులో వడ్డెర్ల జిల్లా నాయకుడు మధురాజు, వెంకటం పల్లి టిడిపి నాయకులు దేరంగుల చంద్ర, పెయింటర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి.. కొల్లాపురమ్మ

**- 19న జాతర ముగింపు**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** గ్రామంలో భక్తులు భక్తిశ్రద్ధలతో కోరిన కోర్కెల తీర్చే కల్పవల్లిగా కొల్లాపూర్ అమ్మ దేవత విరజల్లతుంది అనడంలో సందేహం లేదు. నేడు లక్ష్మంపల్లి గ్రామంలో కొల్లాపురమ్మ అమ్మవారికి సాయంత్రం అంగరంగ వైభవంగా మహిళలచే జ్యోతుల ఊరేగింపు ప్రదర్శనతొ ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేసి దేవతకు సమర్పించారు. ఈ ప్రదర్శన ఉరాలు మెదుతో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఈ జాతర మహోత్సవంలో భాగంగా తలత గంగపూజతో ప్రారంభమైన విషయం తెలిసిందే. మండల పరిధిలోని లక్ష్మం పల్లి గ్రామంలోవెలసి ప్రజల ఆరాధ్య దైవంగా వెరిజల్లుతున్న వెలిసిన కొల్లాపురమ్మ జాతర మహోత్సవాలు ఈనెల 15 నుంచి 19 వరకు కొనసాగుతాయని ఆ గ్రామస్తులు పేర్కొన్నారు. మంగళవారం ఆ గ్రామస్తులు తెలిపిన జాతర మరిన్ని వివరాలు ఇలా. 15న గంగా పూజ, 16న సాయంత్రం నాలుగు గంటలకు మహిళల జ్యోతుల ప్రదర్శన, 17న అమ్మవారికి బలిదానం, 18 గ్రామశాంతి కోసం పోతుల రాజు ఆధ్వర్యంలో గావు కార్యక్రమం, 19న సాయంత్రం తల ఎత్తుట, అమ్మవారిని గ్రామ పురవీధుల్లో ఊరేగిస్తారు, ఈ కార్యక్రమాలతో జాతర కార్యక్రమం ముగిస్తుందని తెలిపారు. ఈ జాతర వేడుకలును ప్రజలు విని విని ఎరగని రీతిలో రూ,లక్షలు వెచ్చించి ప్రతిష్టాత్మకంగా భారీ ఎత్తున జాతర నిర్వహించడం విశేషం. తద్వారా యావన్మంది భక్తదులు కొల్లాపూరమ్మ జాతర మహోత్సవాలును భక్తాదులు తిలకించడానికి విరివిగా విచ్చేసి అమ్మ వారి కృపకు పాత్రలు కావాలని ఆ గ్రామస్తులు ఒక ప్రకటనలో కోరారు. ఈ జాతరలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ఆధ్వర్యంలో గట్టి బంధ బస్సు ఏర్పాటు చేశారు.

## అనంతపురం తెదేపా పార్లమెంట్ అభ్యర్థిగా రాజహంస శ్రీనివాసులకు అవకాశం కల్పించాలి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అనంతపురం తేదేపా పార్లమెంట్ అభ్యర్థిగా జిల్లాలో అధిక శాతం జనాభా ఉన్న కురుబ సామాజిక వర్గానికి చెందిన రాజహంస శ్రీనివాసులకు అవకాశం కల్పించాలని ఉరవకొండ మండల కురుబ సంఘం ప్రతినిధులు చాబాల ఈశ్వరప్ప, బూదగవి చిరంజీవి, పులింద్ర తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును కోరనున్నట్లు తెలిపారు. మంగళవారం వారు స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో బలమైన బిసి సామాజిక వర్గమైన కురుబలకు తెదేపా అనంత పార్లమెంట్ స్థానాన్ని కేటాయించాలని వారు పార్టీ అధిష్టానాన్ని కోరనున్నట్లు వెల్లడించారు. అనంత పార్లమెంట్ పరిధిలోని రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం, గుంతకల్, సింగనమల, అనంతపురం, తాడిపత్రి నియోజకవర్గాల్లో 30 శాతం పైబడి కురుబ కులస్తులు ఉన్నట్లు తెలిపారు.తెదేపా ఆవిర్భావం నుంచి ఈ పార్లమెంట్ పరిధిలో కురుబ కులస్తులు పార్టీకి విధేయులుగా, నిబద్ధత కలిగిన కార్యకర్తలుగా తమ వంతు కృషి చేస్తున్నట్లు గుర్తు చేశారు. పార్టీ గెలుపోటములను సైతం శాసించే నిర్ణయాత్మక శక్తి సామర్థ్యాలు తమ సామాజిక వర్గానికి ఉన్నట్లు తెలిపారు. కురుబ సామాజిక వర్గానికి సంఘం జిల్లా అధ్యక్షులుగా రాజహంస శ్రీనివాసులు ఎంతో తోడ్పాటును అందిస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలో జరగనున్న సారస్వత ఎన్నికలలో అనంత పార్లమెంట్ నుంచి తెదేపా అభ్యర్థిగా రాజహంస శ్రీనివాసులకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ను కోరుతున్నట్లు చెప్పారు. నిరుపేద కురుబ విద్యార్థుల విద్యాభివృద్ధికి రాజహంస అన్ని విధాల ఆర్థిక చేయూత



అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన గొర్రెల కాపరులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం మంజూరులో తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో పేరు మోసిన బిల్డర్ గా అన్ని సామాజిక వర్గాలతో రాజహంసకు సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నట్లు గుర్తు చేశారు. కురుబ కులస్తుల ఆరాధ్య దైవమైన బీరప్ప స్వాముల గుడికట్ల సంబరాల నేపథ్యంలో అనంత కేంద్రంగా లక్షకు పైగా తన సామాజిక వర్గాన్ని సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన చరిత్ర రాజహంస శ్రీనివాసులు సొంతం చేసుకున్నారని తెలిపారు. అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిత్వానికి తెదేపా నుంచి కురుబ సామాజిక వర్గానికి చెందిన రాజహంస శ్రీనివాసులకు అవకాశం కల్పించాలని తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నా యుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు విన్నవించనున్నట్లు విలేకరులకు తెలిపారు.

## జనసేన, టీడీపీ ఆధ్వర్యంలో నీటి సరఫరా



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలం నరసాపురం గ్రామ గొల్లలదొడ్డిలో గత ఇరవై రోజులుగా నీలకంటపురం శ్రీ రామిరెడ్డి నీరు రాకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అంతే గాక ఆ ఊరిలో మారెమ్మ జాతర సందర్భంగా మరింత ఇబ్బందిగా ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారని జనసేన, తెలుగుదేశం పార్టీల దృష్టికి రావడంతో వెంటనే ఇరు పార్టీలు నాయకులు స్పందించి నీటి ట్యాంకర్ ద్వారా దాదాపు పదివేల లీటర్ల నీటిని గొల్లలదొడ్డి లో ప్రజలకు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు సుధీర్, నాని, తిప్పయ్య, రవికుమార్ నాయక్, మురళి మోహన్, టిడిపి నాయకులు ప్రవీణ్ నాయక్, అవినాశ్, తేజ, హనుమంతు నాయక్ మరియు ఇరు పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## నరసాపురంలో మారెమ్మ జాతర



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో గ్రామంలో నరసాపురం గ్రామంలో మంగళవారం మారమ్మ జాతర ప్రారంభమైనది. స్వస్తిశ్రీ శోభకృత నామ సంవత్సరము పుష్య మాస శుక్ల సప్తమి (శూన్యమాసం) మంగళవారం జల్ది కార్యక్రమం ఉదయం 10గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించడం జరిగింది. అలాగే బుధవారం గ్రామ దేవత మారెమ్మకు పూజా కార్యక్రమాలు, అలంకరణ నిర్వహించడం జరుగు తుందని గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తెలిపారు.

## లక్ష్మంపల్లిలో ఘనంగా కొల్లాపూర్ అమ్మ జాతర



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని లక్ష్మంపల్లి లో కొల్లాపురం జాతర జయప్రదం చేయాలని శెట్టూరు మండల వైసీపీ నాయకుడు వడ్డే ముత్యాలు, లక్ష్మంపల్లి గ్రామ సర్పంచ్ మల్లెల వన్నూరు స్వామి తదితర గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఓ ప్రకటనలో తెలియజేస్తూ లక్ష్మంపల్లి గ్రామంలో జరిగే కొల్లాపూర్ అమ్మ జాతర మహోత్సవాల్లో భాగంగా అంటే ఈ నెల 15 నుంచి సోమవారం నుండి ప్రారంభమయ్యే కార్యక్రమంలో మంగళవారం సాయంత్రం నాలుగు గంటల నుండి జ్యోతుల ఊరేగింపు తెల్లవారుజామున మూడు గంటల నుండి దున్నపోతుల బలి జంతుబలి గురువారం పోతుల రాజు వారి ఆధ్వర్యంలో గావు వంటి కార్యక్రమాలతో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు తల ఎత్తుట మరియు రాత్రికి కొల్లాపూర్ అమ్మ విగ్రహ ఊరేగింపు వంటి కార్యక్రమాలతో జాతర కార్యక్రమం ఉంటుందని గ్రామ పెద్దలు తెలియజేశారు. ఈ జాతర సందర్భంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు మంగళవారం రాత్రి 9 గంటల నుంచి పలు వివిధ సాంస్కృతిక కార్యక్రమంలో పలు రకాల నాటక ప్రదర్శనలతో జాతర కార్యక్రమాలు ఉంటాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. గ్రామస్తులు శెట్టూరు మండలం నాయకులు వడ్డే ముత్యాలు, లక్ష్మంపల్లి గ్రామ సర్పంచ్ మల్లెల వన్నూరుస్వామి, టీచర్ బొమ్మయ్య, హరిజన పాతన్న, బోయ రవికుమార్, బోయ వీరభద్ర, ఆర్టీసీ కంట్రోలర్ మరిస్వామి, విలేకరి జయరాములు, తదితర గ్రామ ప్రజలు ఈ సందర్భంగా తెలియజేశారు.

## అనారోగ్యంతో వృద్ధుడు ఆత్మహత్య



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండలం కేంద్రంలోని కోన రోడ్డులో నివాసం ఉంటున్న లక్ష్మీ శెట్టి నారాయణస్వామి 65 అనే ఉర్దూ అనారోగ్యంతో మంగళ వారం ఇంటిలో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఇందుకు పోలీసుల వివరాలు ఇలా ఉన్నాయి. లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న నారాయణస్వామి గత ఆరు నెలలుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ పలుచోట్ల వైద్య సేవలు అందించిన నయాం కాకపోవడంతో మంగళవారం తన భార్య ఆదిలక్ష్మి తన కూతుర్ని గుత్తిలో వదిలిపెట్టి వస్తానని వెళ్లడంతో ఇంటిలో ఎవరు లేకపోవడం కిడ్నీ సమస్య ఎక్కువ కాలం మనస్థాపానికి గురై ఒరేయ్ మంగళవారం సాయంత్రం చీరతో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. సంఘటన స్థలానికి ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పోలీస్ సిబ్బంది పరిశీలించి వివరాలు ఆరా తీశారు. కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం శవాన్ని తాడపత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## సీనియర్ సౌత్ జోన్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్ల విజయకేతనం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** 2024 జనవరి 12 నుంచి 16 వరకు తెలంగాణ రాష్ట్రం జనగాం జిల్లాలో జనగాం పట్టణము నందు సాఫ్ట్బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వ ర్యంలో తెలంగాణ సాఫ్ట్బాల్ అసోసియేషన్ సౌజన్యంతో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ , పాం డిచ్చేరి, కర్ణాటక, కేరళ, తమిళనాడు, గోవా 7రా ష్ట్రాలు పాల్గొన్న సీనియర్ సౌత్ జోన్ సాఫ్ట్బాల్ పురుషుల , మహిళల ఛాంపియన్షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ పురుషుల జట్టు తెలంగాణపై 08-01 తేడాతో విజయం సాధించి ప్రథమ స్థానం సాధించింది. ఆంధ్రప్రదేశ్ మహిళల జట్టు తృతీయ స్థానం సాధించింది. సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కార్యదర్శి %ూ.=% మౌర్య, సీఈవో శ్రీ ప్రవీణ్ అనౌకర్ గారు, తెలంగాణ సాఫ్ట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ శోభన్ గారు, ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్బాల్ అసోసియేషన్ సీఈవో శ్రీ వెంకటేశులు గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్న బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో విజయం సాధించిన ఆంధ్రప్ర దేశ్ పురుషుల మహిళల జట్లకు బహుమతి ప్రధానోత్సవం గావించారు. ఈ సందర్భంగా శ్రీ ప్రవీణ్ అనౌకర్ సీఈఓ మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్బాల్ క్రీడాకారులు విశేషంగా రాణిస్తున్నారని దీనికి వెంకటేశులు సీఈఓ గారి ప్రోత్సాహం మరియు ఆర్డిటి వారి సహాయ సహకారాలతో ఆంధ్రప్రదేశ్ జట్టు అద్భుత విజయాలు సాధిస్తున్నదని దీనికి కారణమైన ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్బాల్ అసోసియేషన్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ టోర్నమెంట్ లో చక్కటి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఇంటర్ జోన్ పోటీలలో పాల్గొంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. గెలుపొందిన ఆంధ్రప్రదేశ్ పురుషుల మహిళల క్రీడాకారులకు వెంకటేశులు సీఈవో అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి మరియు కోచ్ లు బద్రి, సింహాద్రి, లతా దేవి తదితరులు పాల్గొన్నారు

## డిటిఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక





అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డి టి ఎఫ్) జిల్లా నూతన కార్యవర్గ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో జార్జ్ అధ్యక్షతన అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల డీటీఫ్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో డిటిఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు మంజుల, జిల్లా ప్రధాన కార్యదర్శి గా బి. పురుషోత్తం ఉపాధ్యక్షులు బి. సరోజిని, కృష్ణ, సుజాత,కవితారాణి ఉపకార్యదర్శులు చాంద్ బాష, కాశమ్మ, శంకర్ రెడ్డి, ధనలక్ష్మి , రాష్ట్ర కౌన్సిల్లర్లు గా విజయ్ డానియల్, దౌలత్ ఖాన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి సహచర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమే లక్ష్యంగా డిటిఎఫ్ ఆధ్వర్యంలో పనిచేస్తామని తెలిపారు.

## శ్రీరాముడి అక్షింతలు పంపిణీ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : అయోధ్యలో ఈనెల 22వ తేదీన శ్రీరాముడి ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో ప్రజలకు అక్షింతలు పంపిణీ చేయడం జరుగుతుంది. అందులో భాగంగా మండలంలోని నార ప్పగారిపల్లి గ్రామంలో సోమవారం గ్రామస్తు లకు అక్షింత లతో పాటు చిత్రపటాన్ని ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. కార్యక్ర మంలో సదాశివరెడ్డి, రమ ణమ్మ, వరదారెడ్డి, రంగమ్మ, రమాదేవి, సరస్వతమ్మ, మల్లప్ప, ప్రతాపరెడ్డి, రాజారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రెడ్డిపల్లి మహేశ్వర్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా షర్మిల నియామకంపై హర్షం

### – మండల కన్వీనర్ పఠాన్ గౌస్ బాషా



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వైయస్ షర్మిల పార్టీ అధిష్టానం నియమించడంపై నల్లమడ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గౌస్ పటాన్ గౌస్ బాషా హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన షర్మిలను నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో ప్రభంజనం సృష్టిస్తుం దని పేర్కొన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైయస్ షర్మిల చేరిక, ఆపై పీసీసీ చేపట్టడం బాధ్యతలు శుభప రిణామని తెలిపారు. షర్మిల రాకతో రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వస్తున్నాయని, దీంతో ఆంధ్రప్రదేశ్లో తిరిగి కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించు కొనునట్లు ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## చరిత్రలో నిలిచిపోయేలా 19న డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

### – పార్టీలు, కుల మతాలకు అతీతంగా తరలివచ్చి విజయవంతం చేయాలి

### – రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ యం.విక్టర్ ప్రసాద్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 19వ తేదీన విజయవాడలోని స్వరాజ్ మైదానంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతులమీదుగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్క ర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్ర మానికి శ్రీకారం చుట్టిందని, ఈ కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ యం.విక్టర్ ప్రసాద్ పిలుపుని చ్చారు. సోమవారం అనంతపురం నగరంలో ని ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ విజయవాడలోని బందర్ రోడ్డులోని చరిత్రాత్మకమైన స్వరాజ్ మైదానం లో దేశంలో కనీవిని ఎరగని విధంగా 400 కోట్ల రూపాయలు వెచ్చించి 125 అడుగుల డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. విగ్రహంతో పాటు 3,000 మంది కూర్చునే మల్టీ కన్వెన్షన్ హాల్, ఓపెన్ థియేటర్, లైబ్రరీ, ధ్యానం కోసం ప్రత్యేక హాల్, అద్భుత మైన కళాఖండాలు, గ్రీనరి ఏర్పాటు చేస్తున్నా రని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహ న్ రెడ్డి చాలా ప్రతిష్టాత్మకంగా, పకడ్బందీగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని కులాలు, లక్షలాది జనం సమీకరించే విధంగా, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్ర మంలో స్వచ్ఛందంగా పాల్గొనే విధంగా ప్రణాళిక బద్ధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంబేద్కర్ అంటే అందరి వాడని ప్రజలకు చాటి చెప్పే విధం గా సీఎం ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగంతోనే దేశంలో ప్రజలు స్వేచ్ఛగా, సమానత్వంగా ఉన్నారని, ప్రపంచంలో అంబేద్కర్ స్థానం ఎంతో గొప్పదని, ఆయన మహోన్నత వ్యక్తి అన్నారు. పార్టీలకు, కులాలకు, మతాలకు, అతీతంగా, ఒక కళాఖండంగా నిలిచిపోయే విధంగా డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కర ణ చేపట్టడం జరిగిందన్నారు. ఈ విగ్రహా విష్కరణలో ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కళ్యాణదుర్గం ఆర్డీవో రాణి సుస్మిత, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, అంబేద్కర్ గురుకుల పాఠశాలల ఉమ్మడి జిల్లా సమన్వయకర్త ఏ మురళీకృష్ణ, ఎస్సీ ,ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సోషలిజం నిర్మాణానికి కార్మికులందరూ ఐక్యం కావాలి

### – లెనిన్ శత వర్ధంతి పుస్తకావిష్కరణలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు వి.రాంభూపాల్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** రష్యాలో సోషలిజాన్ని స్థాపించి కార్మిక వర్గ రాజ్యాన్ని నిర్మించిన లెనిన్ శత వర్ధంతి 21న ప్రపంచ వ్యాప్తంగా జరుగుతుంది. ఈ సందర్భంగా కార్మిక వర్గానికి ఆయన అందించిన సేవలను, సోషలిజం ప్రాధాన్యతలను పుస్తక రూపంలో సిపిఎం ప్రచురించింది. మంగళవారం నగరంలోని గణనాయక్ భవన్లో జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యద ర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ నల్లప్ప, ఎం బాల రంగయ్య, వి సావిత్రి, ఎస్ నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు. రాంభూపాల్ మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థ కొద్ది మందిని మాత్రమే సంపన్నులుగా చేస్తుందని అత్యధిక మందిని పేదరికం దారిద్ర్యంలో ముంచుతుందని మార్క్సిజం బోధించిందనీ తెలిపారు. ఈ అసమాన వ్యవస్థ ను మార్చడానికి ప్రపంచ కార్మికులం తా ఏకం కావాలని కార్ల్ మార్క్స్ పిలుపునివ్వగా లెనిన్ రష్యాలో అలాంటి సోషలిజాన్ని నిర్మించి మార్సిజం సిద్ధాంతం మాత్రమే కాదని ఆచరణకు మార్గదర్శని రుజువు చేశారన్నారు. భారతదేశంలో ఆదాని అంబానీల ఆస్తులు ప్రపంచ కుబేరుల స్థాయికి పెరగగా, ప్రజలు మాత్రం ఆకలి, నిరుద్యోగంతో కూనరిల్లుతున్నారు. ప్రపంచ ఆకలి సూచికలో మన దేశం 129వ స్థానానికి దిగజారిందన్నారు. ప్రజల సమస్యల్ని అధికార రాజకీయ పార్టీలను మార్చడం ద్వారా సాధ్యం కాదనీ, అంతిమ పరిష్కారం సమాజాన్ని సమూలంగా మార్చడమే నన్నారు. అందుకు సోషల్ జమే సరైన మార్గమన్నారు. ఆ మార్గాన్ని అనుసరించడానికి మార్క్సిజం సిద్ధాంతాన్ని మరింత లోతుగా అధ్యయనం చేయడానికి ఇది సరైన సందర్భం అని తెలిపారు. లెనిన్ చూపిన మార్గంలో భారత దేశంలో సోషలిస్టు వ్యవస్థ నిర్మించేందుకు కష్టజీవులందరూ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం శ్రేణులు ప్రజల్లో విస్తృతంగా పని చేయాలని కోరారు.

## నగరంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ : పలువురికి గాయాలు

### – ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో భారీ బందోబస్తు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని అంబేద్కర్ కాలనీలో సోమవారం మధ్యాహ్నం ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. పాత ఘర్షణలు చిన్నపాటి వాగ్వివాదం మధ్య ఇరు వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు దాడి చేసుకుని తీవ్ర గాయాల పాలైన సంఘటన జరిగింది. సోమవారం మధ్యాహ్నం అంబేద్కర్ కాలనీ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వైపుకు వెళ్లేందుకు వస్తున్న వారిపై ఒక వర్గం వారు దూషణలకు దిగారు దీంతో వారు దూషించే అంశానికి సంబంధించి ఎందుకు దూషిస్తున్నారని ప్రశ్నించారు. దీంతో ఒక్కసారిగా ఒక వర్గం వారు కత్తులు రాడ్లు కర్రలతో దాడికి పాల్పడ్డారు. దీంతో శివకుమార్, అరుణ్, చిన్న, దేవ, రాజేంద్ర, అరుణ, శ్రీనివాసులు, నాగరాజు, జగదీష్, కళావతి, శరత్, రామాంజనేయులు అనే వారు గాయపడ్డారు. మరో వర్గం లో గోవిందమ్మ, కళ్యాణ్ కుమార్, ఆకాష్, అఖిల్, సురేష్, అజయ్, దుర్గమ్మ, రవికుమార్ లు గాయపడ్డారు. గాయపడిన వారు అనంతపురం ప్రభుత్వ సభజన ఆసుపత్రికి చేరుకొని అక్కడ కూడా ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారు. దీంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి వచ్చి వారిని చెదరగొట్టారు. నాలుగవ పట్టణ సీఐ ప్రతాపరెడ్డి ఇరువర్గాల వారిని ఇలాంటి దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడుల్లో గాయపడిన వారిని చికిత్స అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

## – ఉత్సాహంతో పాల్గొన్న భక్తులు



రొళ్ల, మేజర్ న్యూస్: రొళ్ల మండలంలోని పిల్లిగుండ్లు గ్రామంలో అయోధ్య నుండి వచ్చి న అక్షింతలకు స్థానికంగా వెలసిన ఆంజేనేయ స్వామి ఆలయంలో పూజలు చేయించి అక్షింతలను వృద్ధి చేసుకుని రామ నామంతో శ్రీరాముని చిత్రపటాన్ని ఊరేగిస్తూ భజన కార్యక్రమం నిర్వహిస్తూ ఇంటింటికి వెళ్లి అక్షిం తలు పంపిణీ చేశారు.ఆలాగే ఈ నెల 22న అయోధ్యలోని నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టపనను పురస్కరించుకొని అయోధ్య నుంచి వచ్చిన చిత్రపటాలతో పాటు దేవాలయం ప్రాధాన్యతను వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రతి ఇంటికి చేరావేశారు.ఆలాగే విగ్రహ ఆవిష్కరణ రోజు ప్రతి ఇంట సాయంత్రం రాముని మంత్రాన్ని జపిస్తూ దీపాలు అంటించి శ్రీరాముని చిత్రపటం లేదా ఆంజనేయ స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయించి మహా మంగళరాతి తీర్థ ప్రసాదం స్వీకరించి మొక్కులు తీర్చుకోవాలని భక్తులకు సూచించారు.అనంతరం గ్రామంలో ఊరేగింపుగా వెళ్లిన రాముని చిత్ర పటానికి ఘన స్వాగతం పలుకుతూ పూజలు చేయించారు. గ్రామంలో అందరు కుల మతం బేధం లేకుండా పాల్గొని పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాతీయ అథ్లెటిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన సాకే బాబుకు సన్మానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గోవాలో జరిగిన 22వ జాతీయ పారా అథ్లెటిక్స్ లో షాట్ పుట్ విభాగంలో జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన కందుకూరికి చెందిన సాకే బాబును సిపిఐ నాయకులు మంగళవారం ఇంటికి వెళ్లి శాలువా కప్పి సన్మానించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ.. సాగే బాబు జాతీయ పారా అథ్లెటిక్స్ లో గోల్డ్ మెడల్ తీసుకొచ్చి అనంతపురం జిల్లాకు, సొంత ఊరికి ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐనియోజవర్గ సహాయ కార్యదర్శి నాగరాజు, శాఖ కార్యదర్శి నల్లప్ప ఏఐఎస్ఎఫ్ ఉమామహేష్ వంశి నాయుడు, లింగమయ్య, శివయ్య పాల్గొన్నారు.

# వైసిపి నాయకులకు ఎమ్మెల్యే పరామర్శ



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని వంకరకుంట గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న శివారెడ్డి ని, అరుణమ్మ ను,రెడ్డిపల్లె లో ఇటీవల మృతి చెందిన నబీరసూల్ కుటుంబాన్ని, లక్ష్మీదేవమ్మ కుటుంబాన్ని, బాసంవారిపల్లె లో అనారో గ్యంతో బాధపడు తున్న మాధవ రెడ్డి ని,సుశీలమ్మ ను కుంచపు గంగులమ్మ ను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పరామర్శించారు. అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించి ధైర్యం నింపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయ కులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన సందడి కార్యక్రమం

## – ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన జబర్దస్త్ సునామి సుధాకర్



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :పుట్టపర్తిలో గత రెండు రోజులుగా సందడి శ్రీ సత్య సాయి జిల్లా అత్యంత ప్రతిష్టాత్మకమైన హొటల్ "సాయి టవర్స్"లో శిల్పారామం వేదికపై సాయి టవర్స్ ఎండి ఎం పద్మనాభం ఆధ్వర్యంలో కొనసాగాయి. జబర్దస్త్ సునామీ సుధాకర్ హాజరై తన హాస్యం తో ఆకట్టుకున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణ ప్రజలు సంతోషంగా ఉండేలా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయి టవర్స్ ఎండి పద్మనాభం సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో దాదాపుగా 200 మందికి ఉపాధి కల్పిస్తూ నాటినుండి నేటికీ అందరి మన్ననలను ప్రశంసలను పొందుతున్నారు.



# సుపరిపాలనకు కేంద్రంగా మారనున్న నాసిన్..

మొదటి పేజీ తరువాయి

ఆలయంలో ఆశీర్వదించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. దేశమంతటా వ్యాపించిన రామభక్తి వాతావరణాన్ని గుర్తించిన ప్రధాన మంత్రి, శ్రీరాముని స్ఫూర్తి భక్తిని మించినదని సూచించారు. శ్రీ రాముడు సుపరిపాలనకు గొప్ప ప్రతీక అని, ఆయన NACIN కి కూడా గొప్ప స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు.

మహాత్మా గాంధీని ఉటంకిస్తూ, రామరాజ్యం ఆలోచన నిజమైన ప్రజాస్వామ్యం వెనుక ఉన్న భావన అని ప్రధాని అన్నారు. అతను రామరాజ్య సిద్ధాంతానికి మద్దతు ఇవ్వడం వెనుక మహాత్మా గాంధీ జీవిత అనుభవాన్ని హైలైట్ చేశాడు మరియు ప్రతి పౌరుడి గొంతు వినిపించే మరియు ప్రతి ఒక్కరికి తగిన గౌరవం లభించే దేశం గురించి మాట్లాడాడు. "రామరాజ్య పౌరుల గురించి చెప్పబడింది", "రామ రాజ్య వాసి (పౌరుడు), తల ఎత్తుకుని న్యాయం కోసం పోరాడు, అందరినీ సమానంగా చూడు, బలహీనులను రక్షించు, ధర్మాన్ని నిలబెట్టుకో అని సంస్కృత శ్లోకాన్ని ఉటంకిస్తూ ప్రధాన మంత్రి అన్నారు. అత్యున్నత స్థాయి, మీరు రామరాజ్య వాసులు". ఈ నాలుగు స్తంభాలపై రామరాజ్యం స్థాపించబడిందని, ఇక్కడ ప్రతి ఒక్కరూ తల ఎత్తుకుని, గౌరవంగా నడవవచ్చని, ప్రతి పౌరుడిని సమానంగా చూస్తారని, అణగారిన వారికి రక్షణ లభిస్తుందని, ధర్మానికి అత్యంత ప్రాధాన్యత ఉందని ఆయన నొక్కి చెప్పారు. "21వ శతాబ్దంలో, ఈ ఆధునిక సంస్థల నియమాలు మరియు నిబంధనలను అమలు చేసే నిర్వాహకులుగా, మీరు ఈ నాలుగు లక్ష్యాలపై దృష్టి పెట్టాలి, వాటిని గుర్తుంచుకోవాలి" అని ప్రధాన మంత్రి అన్నారు.

రామరాజ్యంలో పన్నుల వ్యవస్థ గురించి స్వామి తులసీదాస్ వివరించిన విషయాన్ని కూడా ప్రధాని ప్రస్తావించారు. రామ్‌చరిత్ మానస్‌ను ఉటంకిస్తూ, ప్రధాన మంత్రి పన్నుల సంక్షేమ అంశాన్ని హైలైట్ చేశారు మరియు ప్రజల నుండి స్వీకరించే ప్రతి పైసా శ్రేయస్సును ప్రేరేపించడానికి ప్రజల సంక్షేమం కోసం వెళ్తుంది. ఈ విషయాన్ని మరింత విశదీకరించిన ప్రధాని మోదీ గత 10 ఏళ్లలో పన్ను సంస్కరణల గురించి మాట్లాడారు. అంతకుముందు కాలంలో ఉన్న బహుళ, పారదర్శకత లేని పన్ను వ్యవస్థలను ఆయన గుర్తు చేసుకున్నారు. "మేము దేశానికి జిఎస్‌టి రూపంలో ఆధునిక వ్యవస్థను అందించాము మరియు ఆదాయపు పన్నును సరళీకృతం చేసాము మరియు ఫేస్‌లెస్ అసెస్‌మెంట్‌ను ప్రవేశపెట్టాము. ఈ సంస్కరణలన్నీ రికార్డు స్థాయిలో పన్ను వసూళ్లను సాధించాయి" అని ప్రధాన మంత్రి అన్నారు. వివిధ పథకాల ద్వారా ప్రజల సొమ్మును తిరిగి ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఐటీ మినహాయింపు పరిమితిని 2 లక్షల రూపాయల నుంచి 7 లక్షల రూపాయలకు పెంచినట్లు ఆయన తెలియజేశారు. 2014 తర్వాత పన్ను సంస్కరణల వల్ల పౌరులకు దాదాపు 2.5 లక్షల కోట్ల రూపాయల పన్ను ఆదా అయింది. దేశంలో పన్ను చెల్లింపుదారుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని, తమ పన్ను సొమ్మును సద్వినియోగం చేసుకున్నందుకు సంతోషంగా ఉందని ఆయన అన్నారు. "మేము ప్రజల నుండి ఏది తీసుకున్నా, దానిని ప్రజలకు తిరిగి ఇచ్చాము, ఇది సుపరిపాలన రామరాజ్య సందేశం" అని ఆయన అన్నారు.

రామరాజ్యంలో వనరులను సరైన రీతిలో వినియోగించుకోవడంపై చూపిన ప్రత్యేక శ్రద్ధను కూడా ప్రధాన మంత్రి హైలైట్ చేశారు. దేశానికి భారీ నష్టాన్ని కలిగించే ప్రాజెక్టులను నిలిపివేసి, పక్కదారి పట్టించి, దారి మళ్లించే గత ప్రభుత్వాన్ని ఎత్తిచూపుతూ, అటువంటి ధోరణులకు వ్యతిరేకంగా తనను హెచ్చరిస్తూ భగవాన్ రాముడితో భరత్‌తో జరిపిన సంభాషణకు సారూప్యతను చూపిన ప్రధాని, "మీరు పూర్తి చేస్తారని నాకు నమ్మకం ఉంది. తక్కువ ఖర్చుతో కూడుకున్న పనులు మరియు సమయాన్ని వృథా చేయకుండా ఎక్కువ ప్రయోజనాన్ని ఇస్తాయి. గత 10 ఏళ్లలో ప్రస్తుత ప్రభుత్వం ఖర్చును దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడంపై దృష్టి సారించిందన్నారు.

దాదాపు 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుండి విముక్తి పొందారని నీతి ఆయోగ్ నిన్న విడుదల చేసిన తాజా నివేదిక గురించి దేశానికి తెలియజేసినప్పుడు, ఈ విశ్వాసం సానుకూల ఫలితాలను దేశంలో జరుగుతున్న అభివృద్ధి పనులలో చూడవచ్చని ప్రధాని మోదీ నొక్కిచెప్పారు. గత 9 సంవత్సరాలుగా ప్రస్తుత ప్రభుత్వ కృషితో. పేదరిక నిర్మూలన కోసం దశాబ్దాలుగా నినాదాలు చేస్తున్న దేశంలో



ఇది చారిత్రాత్మకమైన అపూర్వమైన విజయంగా పేర్కొన్న ప్రధాన మంత్రి, 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి పేదల సంక్షేమానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత ఫలితమేనన్నారు. ఈ దేశంలోని పేదలు పేదరికాన్ని ఓడించే సత్తా వారికి ఉందన్న విశ్వాసాన్ని ప్రధాన మంత్రి వ్యక్తం చేశారు. "ఈ రోజు ఇది వాస్తవంగా మారడాన్ని మనం చూడవచ్చు" అని ఆయన అన్నారు. ప్రభుత్వం వైద్యం, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి రంగాలకు ఖర్చు చేసి పేదలకు సౌకర్యాలు పెంచిందన్నారు. "పేదవారి సామర్థ్యాన్ని బలోపేతం చేసి, సౌకర్యాలు కల్పించినప్పుడు, వారు పేదరికం నుండి బయటపడటం ప్రారంభించారు", జనవరి 22 న అయోధ్యలో రామ మందిరాన్ని ప్రతిష్టించడానికి ముందు ఇది మరొక శుభవార్త అని ఆయన అన్నారు. "భారతదేశంలో పేదరికాన్ని తగ్గించవచ్చు. , ఇది ప్రతి ఒక్కరిలో కొత్త విశ్వాసాన్ని నింపుతుంది దేశం విశ్వాసాన్ని పెంచుతుంది" అని ఆయన వ్యాఖ్యా నించారు. పేదరికం తగ్గుదల నయా-మధ్యతరగతి పెరుగుదలకు మరియు మధ్యతరగతి విస్తరణకు ప్రధానమంత్రి మోదీ ఘనత వహించారు. ఆర్థిక ప్రపంచంలోని ప్రజలు నయా-మధ్యతరగతి వృద్ధి సామర్థ్యాన్ని మరియు ఆర్థిక కార్యకలాపాలకు వారి సహకారాన్ని గ్రహించారని ఆయన అన్నారు. "అటువంటి పరిస్థితిలో, నాసిన్ తన బాధ్యతను మరింత గంభీరంగా నిర్వర్తించాలి.

ఎర్రకోట ప్రాకారాల నుండి తన సబ్కా ప్రయాస్ పిలుపును లార్డ్ రాముడి జీవితంతో వివరించడం ద్వారా మోడీ మరింత విశదీకరించారు. రావణుడిపై పోరాటంలో శ్రీరాముడు వనరులను తెలివిగా ఉపయోగించుకుని, వాటిని భారీ శక్తిగా మార్చిన తీరును ఆయన గుర్తు చేసుకున్నారు. దేశ నిర్మాణంలో తమ పాత్రను గుర్తించాలని అధికారులను కోరడం ద్వారా ఆయన ముగించారు మరియు దేశ ఆదాయాన్ని, పెట్టుబడులను పెంచడానికి మరియు వ్యాపారాన్ని సులభతరం చేయడానికి సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ మరియు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ పాల్గొన్నారు. ఇతరులలో సందర్భం.

నేపథ్యం

ఆంధ్రాలోని శ్రీ సత్యసాయి జిల్లా, పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, పరోక్ష పన్నులు మరియు నార్కోటిక్స్ (నాసిన్) కొత్త అత్యాధునిక క్యాంపస్, సివిల్ సర్వీస్ కెపాసిటీ బిల్డింగ్ ద్వారా పాలనను మెరుగుపరచాలనే ప్రధాన మంత్రి దృష్టిని సాకారం చేసే దిశగా ప్రదేశ్ భావన మరియు నిర్మించబడింది. 500 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ అకాడమీ పరోక్ష పన్ను (కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ , గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్) మరియు నార్కోటిక్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ రంగంలో సామర్థ్య నిర్మాణానికి భారత ప్రభుత్వం యొక్క అత్యున్నత సంస్థ. జాతీయ స్థాయి ప్రపంచ స్థాయి శిక్షణా సంస్థ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (కస్టమ్, పరోక్ష పన్నులు) అధికారులతో పాటు కేంద్ర అనుబంధ సేవలు, రాష్ట్ర ప్రభుత్వాలు , భాగస్వామ్య దేశాలకు శిక్షణ ఇస్తుంది. ఈ కొత్త క్యాంపస్‌తో పాటు, నాసిన్ శిక్షణ మరియు సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఆగ్మెంటెడ్,వర్చువల్ రియాలిటీ, బ్లాక్‌చెయిన్ అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఇతర అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీల వంటి కొత్త-యుగం సాంకేతికతలను ఉపయోగించడంపై దృష్టి పెడుతుంది.






## అన్నదానంకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు



ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి దేవస్థానంలో అయ్యప్ప మాలధారణ భక్తులకు దాతల సహాయ సహకారాలతో నవంబర్ 16 నుండి జనవరి 15 వరకు 60 రోజుల పాటు అన్నదానం సౌకర్యం కలిపించగా సోమవారంతో అన్న దానం కార్యక్రమం ముగిసినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయు లు నాయుడు తెలిపారు. 56 మంది శాశ్వత దాతలు పగలు బిక్ష (భోజనాలు) 42మంది రాత్రి అల్పాహారం భిక్ష అందిచగా, 22మంది తాత్కాలిక దాతలు అన్నదానం సౌకర్యం కల్పించినట్లు అయన తెలిపారు. ముందుగా అయ్యప్పస్వామివారికి పూజలు నిర్వహించి అనంతరం మధ్యా హ్నం భక్తులకు అన్నదానం సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఆలయంలో బిక్ష పెట్టేందుకు అవకాశం కల్పించిన ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడుకు దాతలు ధన్యవాదములు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం : మాజీ మంత్రి పల్లె



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని కొండకమర్ల అంబేద్కర్ నగర్ కు చెందిన టిడిపి నాయకుడు నరసింహులు అనారోగ్యంతో మృతి చెందాడు. మృతిడి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఫోన్ ద్వారా సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం టిడిపి నాయకులు ద్వారా తక్షణ సాయం 5000 అందజేశారు. అలాగే బొమ్మిరెడ్డి చెరువు ఇండ్లూరి రవీందర్ నాయుడు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో జాకీర్ అహ్మద్, బడిసం రామాంజనేయులు, రవీందర్ నాయుడు, సాదిక్ వలి, ఆంజనేయులు, శంకర, కొండే ఈశ్వరయ్య, గంగాధర్, రామ్మోహన, బడిశం సురేష్, ఈశ్వర్, బడిసం నరసింహులు, రవీంద్ర ,ధారా వెంకట రాముడులు పాల్గొ న్నారు.

## విన్నర్ హులీకుంట జట్టు



రొళ్ల, మేజర్ న్యూస్ : రోళ్ల మండలంలోని యూత్ క్రికెట్ అసోసియేష న్ వారు రెండు రోజుల నుంచి నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో హులికుంట జట్టు విన్నర్ గా నిలిచింది.మొదట అగళి టీమ్ బ్యాటింగ్ చేయగా 8 ఓవర్లలో 39 పరుగులు చేయగా హులీకుంట జట్టు 4 ఓవర్లు మొదటి బంతికి 43 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. విన్నర్ జట్టుకు రొళ్ల జడ్పీటీసీ అనంతరాజు, రన్నర్ జట్టుకు స్థానిక సర్పంచ్ కరియమ్మ తనయుడు రవికుమార్ నగదును బహుమతిగా అందజేశారు.

## ఘనంగా కరియమ్మ దేవతకు జ్యోతుల ఉత్సవం



రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలంలోని హులికుంట పంచా యతీ కే గొల్లహట్టి గ్రామంలో మం గళవారం కరియమ్మ దేవతకు జ్యోతుల ఉత్సవాలు ఘనంగా నిర్వ హించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రము శిర తాలూకా బేవినాహళ్లి గ్రామం లో వెలసిన కరియమ్మ అమ్మవారి ఉత్సవ దేవతను గ్రామం కు తీసుకు వచ్చి గ్రామం నడిబొడ్డున పట్టం ఉంచి ప్రత్యేక అలంకరణ తో విశేష పూజలు నిర్వహించారు. మంగళవారం మహిళలు భక్తి శ్రద్దలతో జ్యోతులను అర్పించారు. అనంతరం గ్రామంలో ఊరేగింపు చేసి ప్రతి ఇంట ఉత్సవం లో విందు భోజనాల ఏర్పాటు తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



గాండ్లపెంట, మేజర్‌న్యూస్ : మండలంలోని నరస్పగారిపల్లి గ్రామానికి చెందిన మంచాల శ్రీనివాసులు ( 37) అనే వ్యక్తి పొలం వద్ద విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు మంగళవారం బంధువులు తెలిపారు. సమాచారం అందుకొన్న స్థానిక పోలీసులు హుటా హుటిన అక్కడికి చేరుకొని, శవాన్ని పరిశీలించారు. అనంతరం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు శ్రీనివాసులుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## రక్తదానశిబిరంను జయప్రదం చేయండి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు ఈ నెల 18న 28వ వర్ధంతి సందర్భంగా టిడిపి కదిరి నియోజక వర్గ అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వ ర్యంలో నిర్వహి స్తున్నట్లు మండల కన్వీనర్ రాజశేఖర్ తెలిపారు. కదిరి పట్టణం లోని ఆర్య వైశ్య కళ్యాణ మండ పంలో గురు వారం ఉదయం 8.30 రక్తదాన శిబిరంకు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమా నులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మండల కన్వీనర్ కోరారు.

# 18న ఎన్టీఆర్ 28 వర్ధంతి

**- మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు**

**- కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్**



కదిరి, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు ఈనెల 18న 28వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట మాటా ్లడుతూ ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు మెగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా నియోజకవర్గంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం భాగస్వామ్యం కావాలని కోరారు. తెదేపా ఆవిర్భావమే సమాజంలోని అసమానతలు లేకుండా చూడాలని, ఆర్థిక అసమానతలు తొలగించాలని, సమాజంలో సమూలమైన మార్పులు తీసుకురావాలని భావించినట్లు తెలిపారు. అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు విద్యను అందించడం, బసవ తారక క్యాన్సర్ ఆస్పత్రి, పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలువడం జరుగుతోందన్నారు. ఇలా అనేక రకాలుగా స్వర్గీయ నందమూరి తారకరామరావు పేరుమీద సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. 18న నిర్వహిస్తున్న కార్యక్రమాలలో పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొనాలని, ఉదయం 9 గంటలకు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యకర్తమానికి ఎన్టీఆర్ ట్రస్ట్ సభ్యులు, స్థానికంగా ఉన్న వైద్యులు పాల్గొంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం



నల్లమాడ,మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడిగా బి ఆర్ కేశప్ప నియమి తులయ్యారు. మంగళవారం మండల పరిధి లోని దొన్నికోట లో వైఎస్ఆర్ పార్టీ నాయకులు పులి పారువేట కు ఆహ్వానించి, ఘనంగా దుశ్యాలువతోపాటు ప్రసిద్ధిగాంచిన తిమ్మాం బ మర్రిమాను చిత్రప టాన్ని అందజేసి సన్మా నించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పుట్టపర్తి నియోజ కవర్గం లో పార్టీ బలోపేతం కోసం నిర్విరా మంగా పనిచేయ డంతో పార్టీ గుర్తించి ఈ పదవికి ఎంపిక చేయడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు రాబోవు కాలంలో పార్టీని గెలిపించే విధంగా చర్యలు చేపట్టి నాయకులు కార్యకర్తలు కలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని పుట్టపర్తి నియోజకవర్గంలో శ్రీధర్ రెడ్డిని గెలిపించే విధంగా కృషి చేయునట్లు పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో నాయకులు అశ్వర్థ నాయుడు, కురుమాల సర్పంచ్ లింగమూర్తి, బాలాజీ నాయుడు, గంగి నాయుడు, ఆంజ నేయులు ఉన్నారు.

## తల్లిదండ్రులు మందలించారని ఆత్మహత్య



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దొన్నికోట పంచాయ తీలోని గూడ మేకల పల్లి గ్రామానికి చెందిన ఏకీల మహేంద్ర 24 తల్లిదండ్రులు మం దలించారని ఆత్మహత్య చేసుకున్న ట్లు తండ్రి రాంనర్సు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. మృతుడు మహేంద్ర కళ్యాణ్‌దుర్గంలో టిప్పర్ డ్రైవర్ గా పనిచేసు కుంటూ జీవనం సాగిస్తున్నాడని, ఈ క్రమంలోనే కొన్ని వ్యసనాలకు బానిసై చిల్లర అప్పులు చేయడంతో తల్లిదండ్రులు తెలుసు కొని మహేంద్ర మంద లించడంతో ఈనెల 2న ఇంటి నుంచి బయటికి వెళ్లి 14న గూడ మేకలపల్లి సమీపంలో ప్రధాన రహదారి ప్రక్కన పిల్లిగుండ్ల బావిలో శివ మై కనిపించాడని పేర్కొన్నారు. శవ పంచనామ నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసు పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పలు కుటుంబాలకు పల్లె పరామర్శ..



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మండలం బొగ్గల పల్లికి గ్రామా నికి చెందిన చిన్న రామప్ప అనారోగ్య కారణంగా సోమవారం రాత్రి మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వారి స్వగ్రామానికి వెళ్లి మృతదేహాన్ని సంద ర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించి ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. అనం తరం రామాపురం గోపేపల్లి గ్రామాలలో అనారోగ్యంతో బాధప డుతున్న పలు కుటుం బాలను పరామ ర్శించి వైద్య చికిత్సల ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సాయం అందిం చారు. ఈ కార్యక్రమం లో మండల తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ మైలేశంకర్, అబ్బాస్ ఖాన్ , మండల మైనార్టీ నాయకులు బాబావలి పాల్గొన్నారు.

## ఘనంగా పార్వేట ఉత్సవం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మకరసంక్రాంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. భోగి, సంక్రాంతి, కనుమలను ప్రజలు సంప్రదా యపద్ధతిలో ఆనం దంగా జరుపుకు న్నారు.పండుగ పర్వదిన కనుమ రోజున ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పాలపాటి దీన్ని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషే కాలు తో పాటు దూప దీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఊరే గింపు విగ్రహం ను ఆలయ పరిసరాలు చుట్టూ ప్రదక్షిణాలు చేశారు. కుందేలును విడిచి పార్వేట్ ను నిర్వహించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా గట్టి బందోబస్తు నిర్వహించిన ఏ.య స్.ఐ శేక్షావలి, సిబ్బంది ప్రతాప్, రంజిత్ లను సన్మానించి స్వామి వారి ఫోటోలు అందిం చారు. ఆలయ ప్రాంగ నం మంతా శ్రీ రామ నామ స్మరణతో మారు మోగాయి. సర్పంచ్ హైటెక్ రమణ, పూజారులు, నాగ రాజు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఖాద్రీశుడి భక్తులకు అన్నదానం చేసిన వైసీపీ ఇన్‌చార్జ్ మక్బూల్

కదిరిరూరల్, మేజర్‌న్యూస్ : శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి పులి పార్వేట ఉత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు కదిరి వైసీపీ ఇన్‌చార్జ్ బీఎస్ మక్బూల్ అహ్మద్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.స్వామి ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశామని, చుట్టు ప్రక్కల మండలాల ప్రజలు స్వామి వారి ఉత్సవాన్ని తిలకించడానికి వస్తారని, భక్తుల ఆకలిని తీర్చడానికి అన్నదానం ఏర్పాటు చేసినట్లు వైసీపీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# లేపాక్షి శిల్ప సంపద అద్భుతం

## – భారత ప్రధాని నరేంద్రమోడీ

**అనంతపురం క్రైం/లేపాక్షి మేజర్ న్యూస్ :** భారత పురాతత్వ చరితంలో "లేపాక్షి" శిల్ప సంపద ఓ మహా అద్భుతం అని.. దేశ ప్రధాని నరేంద్రమోడీ అభివర్ణించారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శ్రీ సత్యసాయి జిల్లాలో.. చారిత్రాత్మక పర్యాటక పుణ్యక్షేత్రం లేపాక్షిని దేశ ప్రధాని నరేంద్రమోడీ సందర్శించారు. మధ్యా హ్నం 1.30 గంటలకు హెలికాప్టర్ ద్వారా లేపాక్షి హెలీప్యాడ్ చేరుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. లేపాక్షిలో పాపనాశేశ్వర, వీరభద్ర స్వామి ఆలయా లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానార్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లేపాక్షి చారిత్రక విశిష్టత, స్థానిక ప్రఖ్యాత తోలుబొమ్మల కళా ఖండాల విశిష్టత గురించి తెలుసుకున్నారు. భారతీయ చారిత్రక పురాతన వైభవానికి, విజయనగర సామ్రాజ్య సంస్కృతీ, శిల్పకళా సంపదకు ప్రత్యక్ష ఆనవాళ్లుగా.. లేపాక్షి ఆలయ శిల్పకళా ఖండాలు ప్రతిబింబిసున్నాయని ఆయన అభివర్ణించారు. భారతీయ పురాతన చరితాత్మక వారసత్వ సంపదను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. లేపాక్షికి విచ్చేసిన దేశ ప్రధానిని చూసేందుకు పెద్దఎత్తున అభిమానులు, బిజెపి కార్యకర్తలు తరలివచ్చారు. ప్రధానమంత్రి పర్యట సందర్భంగా లేపాక్షి క్షేత్రంలో ప్రధాని కార్యాలయ భద్రతాధికారులు, రాష్ట్ర పోలీసు, అధికార యంత్రాంగం కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం గోరంట్ల. మండల పరిధిలోని పాలసముద్రంలో నూతనంగా నిర్మించిన నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, పరోక్ష పన్నులు , నార్కోటిక్స్ (NACIN) ఇన్స్టిట్యూట్ ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ కమీషనర్ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా రాష్ట్రస్థాయి రాతిదూలం లాగుడు పోటీలు

## – విజేతలకు బహుమతులు ప్రదానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సంక్రాంతి అంటే సంబరమని ఆ సంబరాలకు వన్నె తెచ్చేలా వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద రాష్ట్ర స్థాయి రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించడం అభినందనీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం గ్రామంలో వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమ, మంగళవారం రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీలు అట్టహాసంగా నిర్వహించారు. సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి పోటీలను ప్రారంభించగా. జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర్ మేయర్ మహమ్మద్ వసీం, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, డిప్యూటీ మేయర్లు కొగటం విజయ భాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, వైసీపీ సీనియర్ నేత అనంత చంద్ర రెడ్డి ,ఆనంత లికిత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు,శ్యాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కాగా రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్, వైసీపీ బీసీ సెల్ రీజినల్ కోఆర్డినేటర్ బీసీ రమేష్ గౌడ్ ,సాంస్కృతిక విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ రిలాక్స్ నాగరాజు,



వైసిపి జిల్లా అధ్యక్షులు పైల నరసింహయ్య హాజరయ్యారు. అదేవిధంగా మంగళవారం ఉదయం అనంతపురం ఎంపీ తలారి రంగయ్య , తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి లు హాజరై పోటీలను ప్రారంభించారు. విశాలమైన ప్రదేశంలో 2 రోజుల పాటు నిర్వహించిన ఈ పోటీలకు నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు.ప్రజల కోసం గ్యాలరీని ఏర్పాటు చేశారు.తొలిరోజు న్యూ కేటగిరి విభాగం బలప్రదర్శన పోటీలు నిర్వహించగా 22 జతలు పాల్గొన్నాయి.ఇందులో మొదటి స్థానంలో మామిల్ల సుబ్బారెడ్డి, సీ .కొత్తపల్లి కంబైన్డ్ చిట్టిబోయిన భరత్ కుమార్ యాదవ్,కీర్తిపల్లే వారి ఎద్దులు నిలవగా,2వ స్థానంలో బీరం బుల్స్ బీరం సుబ్రహ్మణ్యేస్వారరెడ్డి యస్.కోత్తురు నంద్యాల జిల్లా,3వ స్థానంలో మహేశ్వర కోల్డ్ స్టోరేజ్ మహేశ్వరరెడ్డి జమ్మలమడుగు టౌన్ కడప జిల్లా(రామన%డద%సాంబ) ఎడ్లు బహుమతులు కైవసం చేసుకున్నాయి.అదే విధంగా సోమవారం సాయంత్రం నిర్వహించిన హార్స్ రైడింగ్ సైతం అందరినీ ఆకట్టుకుంది. మాట్లాడుతూ ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతులను ప్రోత్సహించడం,ఈ ప్రాంత ప్రజలకు రాతి దూలం లాగుడు పోటీలను వీక్షించే అవకాశం కల్పించేందుకు ప్రతి యేటా మిత్రులు,శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు ప్రజలు తరలివచ్చారు.

# అయోధ్య అక్షింతల పంపిణీ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఈ నెల22న అయోధ్య రామాల యంలో నిర్వహించనున్న శ్రీరామ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా అందజేసిన అక్షింత లను మంగళవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రతి ఇంటికి అందజేశారు. విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వ ర్యంలో మండల పరిధి లోని 21 పంచాయ తీల పరిధిలోగల 89 గ్రామాలలో కుల మతాలకతీతంగా ప్రతి ఇంటికి అయోధ్య అక్షింతలు అందించే కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు వారు తెలిపా రు. మంగళవారం మలక వేమల క్రాస్, మల్లేపల్లి, ఒడ్డు కింద తండా, కోటిరెడ్డిపల్లి, దేవర గుడిపల్లి, దిగువపల్లి గ్రామాలలో అక్షింతల పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కేశవ మహేంద్ర, పవన్ కుమార్, కరుణాకర్ గౌడ్, శ్రీనాథ్ మోహన్ గౌడ్, వారి పల్లి సర్పంచ్ శ్రీదేవి శ్రీనాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే..

కదిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి గోరంట్ల మండలంలో నాసిన్ సంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొంనేందుకు పుట్టిపర్తి విమానాశ్రమానికి చేరుకో వడం జరిగింది. ఈ సంద ర్భంగా ముఖ్య మంత్రిని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. సిద్దా రెడ్డి కలిశారు. ఈ సంద ర్భంగానే ముఖ్యమంత్రికి ఎమ్మె ల్యే పుష్పగుచ్చం అందజేశారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

# సత్యసాయి విమానాశ్రయంలో ప్రధానమంత్రికి ఘన స్వాగతం

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలోని లేపాక్షి, గోరంట్ల మండలంలోని పాలసముద్రం సమీపంలో నిర్మించిన నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, పరోక్ష పన్నులు , నార్కోటిక్స్ ఇన్స్టి ట్యూట్ ప్రారంభానికి విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి శ్రీ సత్యసాయి విమానాశ్రయంలో అధికారులు ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. మంగళవారం మధ్యాహ్నం 12:45 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక విమానం ద్వారా సత్యసాయి విమానాశ్రయం కు చేరుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి శ్రీ సత్య సాయి ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, హిందూపురం పార్లమెంటు సభ్యులు గోరంట్ల మాధవ్, మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి, మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి, ఎస్పీ లు సిద్ధార్థ కౌశల్, రఘువీర్ రెడ్డి, జిందాల్ తదితరులు ఘన స్వాగతం పలికారు. మధ్యాహ్నం ఒంటిగంటకు అప్పటికే సిద్ధంగా ఉన్న రక్షణ శాఖకు చెందిన హెలికాప్టర్ల ద్వారా ప్రధానమంత్రి లేపాక్షికి బయలుదేరి వెళ్లారు. లేపాక్షి, నాసిన్ పర్యటనల అనంతరం ప్రధానమంత్రి హెలికాప్టర్ ద్వారా సత్యసాయి విమానాశ్రయానికి 5:45 గంటలకు చేరుకున్నారు. 6 గంటలకు ప్రధానమంత్రి ప్రత్యేక విమానం ద్వారా కేరళకు బయలుదేరి వెళ్లగా సత్య సాయి ట్రస్ట్ సభ్యులు రత్నాకర్ తో పాటు డిప్యూటీ సీఎం నారాయణస్వామి తదితరులు వీడ్కోలు పలికారు.



ప్రధానమంత్రి కి స్వాగతం పలకడానికి వేచి ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు

# అంగన్వాడీల డిమాండ్లను తక్షణమే అమలు చేయాలి

- సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ, అయూబ్ ఖాన్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గత 36 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు తమ ప్రధాన న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణమే అమలు చేయాలని సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ, అయూబ్ ఖాన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా 36వ రోజు దీక్ష చేస్తున్న అంగన్వాడి కార్యకర్తల దీక్షలో వారు పాల్గొని తెలుపుతూ సంఘీభావాన్ని తెలిపారు. మౌన దీక్షగా వారు తమ నిరసన గలాన్ని ప్రభుత్వానికి తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలు ఇన్ని రోజులు దీక్షలు, సమ్మెలు, నిరసనలు చేస్తున్న కూడా చీమకుట్టినట్లు కూడా లేకపోవడం దారుణమని చర్చలకు పిలిచి, సమస్యలు పరిష్కరించకపోవడంతో విఫలం కావడం, చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుపరచాలని తాము డిమాండ్ చేస్తున్నామే తప్ప, మిగతా ప్రభుత్వ సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అమలు చేయడం జరుగుతోందని తెలిపారు. అంగన్వాడిలను భయాందోళనకు గురి చేయడం సరికాదని, రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న కూడా అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులు లలో చలనం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. కేవలం రెండు సంవత్సరాలు కిందట విధులలో చేరిన సచివాలయ ఉద్యోగులకు జీతాలు పెంచడం మంచిదే కానీ, 20 సంవత్సరాలకు పైగా ప్రభుత్వానికి పలు రకాలుగా సేవలు చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల పైన కక్ష ధోరణి సరికాదని, వారి వేతనాన్ని ప్రస్తుత పరిస్థితుల్లో ధరలకు అనుగుణంగా ఉన్నటువంటి తరుణంలో డిమాండ్లను తీర్చడం ప్రభుత్వమే బాధ్యత అని గుర్తు చేశారు. ఏది ఏమైనా అంగన్వాడీ కార్యకర్తల యొక్క న్యాయమైన డిమాండ్లను తీర్చేంతవరకు మా పోరాటాలు ఆపేది లేదని, తగ్గేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దన్న, అంగన్వాడీ ప్రాజెక్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చంద్రకళ, పోతక్క, దీన, చింతమ్మ, మాన్చాలిని దేవి, గోవిందమ్మ, భువనేశ్వరి, సరస్వతి తో పాటు అధిక సంఖ్యలో అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# సంక్రాంతి వేళ రంగుల హరివిల్లులో అయోధ్య మందిరం

-ముగ్గులో చిత్రీకరణ.. డిజైనర్ నాగరాజు దంపతులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** భారతీయ కళా వైభవాన్ని వివిధ రూపాలలో కొంతమంది కళాకారులు తమ భక్తి భావాన్ని, కలలు పెంపొందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని కేశవ నగర్ లో నివసించే జుజారే నాగరాజు, జూజారే ఉషారాణి అనే దంపతులు గత 22 సంవత్సరాలుగా హిందువుల సాంప్రదాయాలు లోని చిత్రాలను, దేశంలోని ప్రముఖ దేశ నాయకుల యొక్క చిత్రపటాలను తమదైన శైలిలో పట్టుచీరాలపై చిత్రీకరించి, తమ కలను అందరికీ స్ఫూర్తిని అందిస్తున్నారు. ఇప్పటికే డిజైనర్ నాగరాజు దంపతులు దేశవ్యాప్తంగా, వివిధ రాష్ట్రాలలో మంచి గుర్తింపును పొందారు. తదుపరి ఒక మంచి ఆలోచనతో సమాజంలో నివసించే ప్రజలందరికీ అయోధ్య ను గుర్తు చేసేందుకు ఈ దంపతులు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా తమ కేశవ నగర్ లోని వీధిలో మూడు మీటర్ల పొడుగునా మూడున్నర గంటల పాటు శ్రమించి ముగ్గుల రూపంలో అయోధ్య రామ మందిరం చిత్రపటాన్ని, చీర కొంగుగా రామ బాణమును, చీర బార్డర్లో జైశ్రీరామ్ అన్న తెలుగు పదాలు, మిగిలిన చీర భాగంలో దీపాలు లను ముగ్గులలో చిత్రీకరించిన వైనం ధర్మవరం ప్రజలందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ ముగ్గును చూడడానికి గత మూడు రోజులుగా తరలివచ్చి మహిళలు పెద్ద ఎత్తున వీక్షించారు. హిందూ సాంప్రదాయాలను పట్టు చీరలపై కూడా కాకుండా ముగ్గులపై కూడా చిత్రీకరించడం పై పట్టణ ప్రజలు, అధికారులు, పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, దంపతులకు ప్రత్యేక అభినందన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ ముగ్గు మూడు మీటర్ల పొడవులో చక్కటి అయోధ్య మందిరాన్ని చిత్రీకరించేందుకు వైలెట్, స్కై బ్లూ, కాసాయి, బంగారు వర్ణం, మట్టి కలర్, రోజా కలర్ లను ఉపయోగించడం జరిగిందని తెలిపారు. డిజైనర్ నాగరాజు మాట్లాడుతూ తన సతీమణి ఉషారాణి తోపాటు కుటుంబ సభ్యుల సహాయ సహకారములతో పట్టు చీరలపై గాని ముగ్గులు వేయడంలో కానీ నాకు సహకరించడం సంతోషంగా ఉందని, ఇటువంటి కలలను నాకు ఆ భగవంతుడే ప్రసాదించడం పూర్వజన్మ సుకృతంగా తాను భావిస్తున్నానని సంతోషాన్ని వ్యక్తం చేశారు. మున్ముందు మరిన్ని చిత్రాలను చిత్రీకరిస్తానని తెలిపారు.

## పాత్రికేయ సంక్షేమ సంఘం కోశాధికారిగా దాదా పీరాన్ ఎన్నిక



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పాత్రికేయ సంక్షేమ సంఘం నూతన కోశాధికారిగా దాదా పీరాన్ ను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి. శ్రీనివాసులు, బి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు ఉన్న కోశాధికారి సంఘం నుండి వైదొలిగారు. ఈ సందర్భంగా దాదా పీరాన్ మాట్లాడుతూ నూతన కోశాధికారిగా ఇంత పెద్ద బాధ్యత ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, నాపై నమ్మకంతో పాత్రికేయల సంక్షేమ సంఘం కోశాధికారిగా నన్ను ఏకగ్రీవంగా కమిటీ సభ్యులు ఎన్నుకోవడం చాలా అభినందన క్రమం, నా పని సక్రమంగా నిర్వహించుకుంటూ మీ అందరి సలహాలు సూచనలు తీసుకుంటూ ముందుకు పోతానని నా ఆత్మ సాక్షిగా తెలియజేస్తున్నానన్నారు.

## జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శిని కలిసిన వాసగిరి మణికంఠ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కాపు సంక్షేమ సేన రాయలసీమ కోఆర్డినేటర్ ఆమంచి స్వాములను గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం రాయలసీమలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి ముఖ్యంగా జనసేన పార్టీ రాయలసీమలో పోటీ చేయబోయే స్థానాల్లో ఎలా విజయం సాధించాలి అనేదానిపై చర్చించారు.

## వైఎస్ఆర్సిపి అబద్ధపు ప్రచారాలు నమ్మొద్దు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** వైకాపా నాయకులు తనపై చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని, అలాంటివారికి త్వరలో తగిన బుద్ధి చెబుతామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళవారం ఆయన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో తాను పార్టీ మారుతానంటూ అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. తన రాజకీయ ఎదుగుదల ఓర్చుకోలేక ప్రతిపక్షాలు ఇలాంటి విషప్రచారం చేస్తున్నాయని, తాను తెలుగుదేశం పార్టీకి,చంద్రబాబు నాయుడు కుటుంబానికి విధేయుడుగా ఉంటానన్నారు. తాను రాజకీయాలకైనా శాశ్వతంగా స్వస్తి చెబుతానుగాని పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. ఇలాంటి విషప్రచారాలు చేస్తున్న వైఎస్ఆర్ పార్టీకి నేతలకు ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేశారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో తనకే టికెట్ లభిస్తుందని విజయం తనదేనన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్ళిన తనకు బ్రహ్మరథం పడుతున్నారని గ్రామాల్లో తనకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే తనపై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని, అలాంటివి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు నమ్మే ప్రసక్తే లేదన్నారు.

**జయహో బీసీకి తరలి రండి..**

అమడగూరు మండలంలో బుధవారం నిర్వహిస్తున్న జయహో బీసీ కార్యక్రమానికి మండలంలోని నలుమూలల నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని అన్ని పంచాయతీలలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం మండల కేంద్రంలో జయహో బిసి బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఈ సభలో బీసీలను ఉద్దేశించి భవిష్యత్ కార్యాచరణ పై మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రసంగించనున్నారు.

# చంద్రబాబు కృషి, ఆలోచన మరువలేనిది

- రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణ కేంద్రంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన నేపథ్యములో ఆనాటి నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా రాయలసీమ కు అనేక కేంద్రీయ సంస్థలు వచ్చాయని, అందులో భాగంగా నాసిన్(ఎన్ఎసిఐఎన్) సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం, పాలసముద్రం దగ్గర దాదాపు 500 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటుకు 2019లో ఆనాటి ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. దాదాపు నాసిన్(ఎన్ఎసిఐఎన్) ఏర్పాటుకు కావాల్సిన భూసేకరణ, అనేక మౌలిక సదుపాయాలు గత తెలుగుదేశం ప్రభుత్వం, ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు హయం లోనే జరిగింది. ఇప్పటి వైస్సార్సీపీ ప్రభుత్వం చేసిందేమి లేదు. అదే విదంగా కియా లాంటి పరిశ్రమలు కూడా గత తెలుగుదేశం ప్రభుత్వం లోనే వచ్చాయి, అనేక మందికి ఉపాధిని అందిస్తున్నాయి. యువత కు ఉపాధి రావాలంటే మరల తెలుగుదేశం ప్రభుత్వం రావాల్సిందే, మరల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కావాల్సిందే అని సవితమ్మ నియోజకవర్గం ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డివి ఆంజనేయులు, గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్య నారాయణ, అడదాలపల్లి మాజీ సర్పంచ్ ప్రసాద్, మాగే చెరువు సర్పంచ్ నరసింహులు, చిన్నపోతన్న, అంజినప్ప, బుసప్ప, ఐటీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిది మంజునాథ్, కేతగానిచేరువు లోకేష్, మణికంఠ, వాసుదేవరెడ్డి, వీరచిన్న, గుట్టురు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అంగన్వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి, తమ వేతనాలను పెంచి ఎన్నికల సందర్భంగా వైయస్ జగన్ ఇచ్చిన తన హామీని నిలబెట్టుకోవాలని సిఐటియు ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు కె. ధనలక్ష్మి, శ్వేత నాగు, జ్యోతి డిమాండ్ చేశారు. ఉరవకొండ రిజిస్టర్ కార్యాలయ ఆవరణంలో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 36 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ అపరిస్కృత సమస్యలు పరిష్కరించాలని గత నెల రోజులకు పైబడి నిరవధిక సమ్మె చేస్తున్న చర్చల పేరుతో కాలయాపన మినహా వైకాపా ప్రభుత్వం ఏ ఒక్క సమస్య తీర్చలేదంటూ అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీ మేరకు తమ వేతనాలు పెంచి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలను అత్యవసర సేవలోకి పరిగణిస్తూ తమపై ఎస్మా ప్రయోగించడం దారుణమని, తక్షణమే తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను ఆపేది లేదని ఆక్రోషించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధుసూదన్, నాగమణి, వరలక్ష్మి, ఝాన్సీ, రంగమ్మ, తులసి బాయ్, నాగవేణి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ చెన్నకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ శివ చిన్న కేశవ స్వామి ఆలయంలో సంక్రాంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకములు కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహించి భక్తి చాటుకున్నారు.







# నాసిన్ ప్రారంభోత్సవ దృశ్య మాలిక

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా, పాలసముద్రంలో కస్టమ్స్, పరోక్ష పన్నులు , నార్కోటిక్స్ జాతీయ అకాడమీ కొత్త క్యాంపస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన ఎగ్జిబిషన్‌ను ప్రధాని తిలకించారు. ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (కస్టమ్, పరోక్ష పన్నులు)లోని 74వ, 75వ బ్యాచ్‌లకు చెందిన ఆఫీసర్ ట్రైనీలతో పాటు భూటాన్ రాయల్ సివిల్ సర్వీస్ ఆఫీసర్ ట్రైనీలతో కూడా ప్రధాన మంత్రి ఇంటరాక్ట్ అయ్యారు.





























